అప్పు తీర్చేసినా... రూ.5లక్షలు కట్టించారు

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం దేవగుప్తం సహకార సంఘంలో గతంలో అప్పు తీసుకుని వడ్డీతో తిరిగి చెల్లించినా మళ్లీ రూ.ఐదు లక్షలు కట్టించుకున్నారని గ్రామానికి చెందిన తోలేటి దొరయ్య నాయుడు వాపోయారు. తనకు పట్టాదారు పాస్ పుస్తకాలు, దస్తావేజులు ఇచ్చేశారని, గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సహకార సంఘానికి వెళ్లి ఎన్ఒసి సర్టిఫికెట్ కావాలని ఆయన దరఖాస్తు చేశారు. వారి పేరున అప్పు ఉందని, రూ.రెండు లక్షల చెల్లించాలని చెప్పారు. దొరయ్య నాయుడు కుమారుడు నగదు చెల్లించారు. ఎన్ఒసి సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇంకా అప్పు ఉంది మళ్లీ రూ,. 3 లక్షలు 4 వేలు చెల్లించమంటే చెల్లించిన తరువాత ఎన్ఒసి సర్టిఫికెట్ ఇచ్చారని తెలిపారు. సహకార సంఘానికి బాకీ లేకుండా బాకీ పేరుతో వసూలు చేశారని జిల్లా సహకార అధికారికి దొరయ్య నాయుడు ఫిర్యాదు చేశారు.

నాణ్యమైన విద్య..మిథ్య

- 'ప్రయివేటు'పై పర్యవేక్షణ కరువు అరకొర
- ప్రభుత్వ విద్యాసంస్థలకు నిధుల కొరత
- నాక్ గుర్తింపు లేని విద్యాసంస్థలు ఎన్నో
- యుజిసి లక్ష్యానికి తూట్లు

కాకినాడ లోని ఓ ప్రయివేటు కళాశాలలో కిక్కిరిసి కూర్చొన్న విద్యార్థులు(ఫైల్)

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

నాణ్యమైన ఉన్నత విద్య మిథ్యగానే మారుతోంది. పలు ప్రభుత్వ, ప్రయివేటు డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు సమస్యల నడుమే చదువులు సాగిస్తున్నారు. ముఖ్యంగా ప్రయివేటు కళాశాల యాజమాన్యాలు వ్యాపారమే పరమావధిగా భావిస్తూ నానాటికి విద్యా ప్రమాణాలను దిగజారుస్తున్నారు. విద్యార్థి దశలో వారి ఉద్యోగావసరానికి ఉన్నత విద్య ఎంతో ముఖ్యం. అటువంటి ఉన్నత విద్య నాణ్యతా ప్రమాణాల ప్రకారం అందని దుస్థితి ఏర్పడింది. ముఖ్యంగా కళాశాలల్లో కనీస సౌకర్యాలు కనిపించడం లేదు. ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో నిబంధనలను తుంగలోకి తొక్కుతున్నారు. ఉన్నత విద్యలో నాణ్యతను పెంచి నైపుణ్యమైన మానవ వనరుల అభివృద్ధి చేయాలని విశ్వవిద్యాలయ నిధుల మంజూరు సంస్థ (యుజిసి) లక్ష్యంగా పెట్టుకున్నా అవి నెరవేరడం లేదు. యుజిసి లక్ష్యాలకు ప్రయివేటు, కార్పొరేట్ యాజమాన్యాలు తూట్లు పొడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. ఈ నేపథ్యంలో దేశంలో ఉన్నత విద్య అందిస్తున్న విద్యా సంస్థలన్నీ తప్పనిసరిగా జాతీయ మదింపు, గుర్తింపు సంస్థ(నాక్) గుర్తింపు పొందాలని యుజిసి, ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఇ) గతంలో మార్గదర్శకాలు జారీ చేశాయి. కానీ అమలు మాత్రం ఎక్కడా కానరావట్లేదు.

ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 399 డిగ్రీ, పీజీ, ప్రొఫెషనల్, లా, బీఎడ్, ఫార్మసీ ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలు ఉన్నాయి. వీటిలో 46 మాత్రమే నాక్ గుర్తింపు పొందాయి. మిగిలిన కళాశాలలు అసౌకర్యాల చెరలో కొట్టుమిట్టాడుతుండగా గుర్తింపుకు దూరంగా ఉన్నాయి.

అరకొర సౌకర్యాలే గతి

ప్రభుత్వ కళాశాలల్లో సైతం మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. సెట్, నెట్‌లలో క్వాలిఫై అయిన అధ్యాపకులను మాత్రమే నియమించాలి. కానీ పలు కళాశాలల్లో గెస్ట్, కాంట్రాక్ట్ అధ్యాపకులతో బోధిస్తున్నారు. 80 శాతం రెగ్యులర్ అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాకినాడ జిల్లాలో ఆరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, రెండు ఎయిడెడ్ కాలేజీలు ఉండగా 220 మంది రెగ్యులర్ అధ్యాపకులు ఉండాలి. ప్రస్తుతం 85 ఖాళీలు ఉండగా వీటి స్థానంలో పార్ట్ టైం అధ్యాపకులను నియమించి బోధన సాగిస్తున్నారు. కొన్ని చోట్ల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. సరైన ల్యాబులు, లైబ్రరీలు అందుబాటులో లేవు. మరుగుదొడ్ల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. బాలికల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో నిధులు సక్రమంగా విడుదల కాకపోవడంతో కనీస సౌకర్యాలు కరువవుతున్నాయి. కాకినాడలోని పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి, రెండు, మూడు సంవత్సరాల్లో అన్ని గ్రూపుల్లో 3,500 మంది చదువుకుంటున్నారు. ఇక్కడ సరిపడా తరగతి గదులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధ్యాపకులు లేరు. మరుగుదొడ్లు, ల్యాబ్స్, లైబ్రరీ, త్రాగునీరు సమస్యలున్నాయి. అలాగే కాకినాడ, పిఠాపురం, పెద్దాపురం, తుని వంటి ప్రాంతాల్లో పలు ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో సైతం ఇరుకు గదుల్లోనే బోధన సాగిస్తున్నారు. నిబంధనలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు.

భారీగా ఫీజులు వసూలు చేస్తున్నా...

పలు ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాయి. కాని విద్యాసంస్థల్లో సౌకర్యాలు పట్ల కనీస శ్రద్ధ చూపడం లేదు. దీంతో అరకొర సౌకర్యాల నడుమ విద్యార్థులు చదువులను పూర్తి చేస్తున్నారు. ఉన్నతాధికారుల నియంత్రణ కొరవడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు 80 శాతం ప్రయివేటు విద్యాసంస్థల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

నాక్ గుర్తింపు ఇలా...

నాక్ ఉన్నత విద్యాసంస్థలను మదింపు చేసి తగిన గుర్తింపు జారీ చేస్తుంది. పాఠ్యాంశాలకు సంబంధించిన అంశాలను, బోధన, అభ్యసన, మూల్యాంకన పద్ధతులు, పరిశోధన, వినూత్న ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, విద్యార్థుల సంక్షేమం, పరిపాలన, నాయకత్వం, యాజమాన్య పద్ధతులను పరిగణలోకి తీసుకుంటారు. ఈ సంస్థ నియమించిన టీమ్ ఆయా కాలేజీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి 8 కేటగిరిల్లో ఏ ప్లస్‌ప్లస్, ఎప్లస్, బిప్లస్‌ప్లస్, బిప్లస్, బి,సి,డి గ్రేడు కేటాయిస్తుంది. అయితే ప్రభుత్వం గతేడాది నాక్ గుర్తింపు తప్పనిసరి అని ప్రకటించినా పలు యజమాన్యాలు ఈ విషయంలో నిబంధనలు ఏ మాత్రం పాటించడం లేదు. ఈ నేపథ్యంలో అర్హత గల అధ్యాపకులను నియమించి, మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రభుత్వం నిబంధనలను ప్రకారం ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజులను క్రమబద్ధీకరించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

సాగునీటి ఎద్దడిని అధిగమించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో చిట్ట చివరి ఆయకట్టు వరకూ పంటలకు పూర్తిస్థాయిలో సాగునీరు సరఫరా కోసం వ్యవసాయ జలవనరులు, రెవెన్యూ అధికారులు పూర్తి సమన్వయం వహించి కార్యాచరణ ప్రణాళిక ద్వారా సాగు నీటి ఎద్దడి సమస్యలను పూర్తిగా అధిగమించాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జలవనరులు, రెవెన్యూ వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించి రబీ సీజన్‌లో సాగు నీటి ఎద్దడి సమస్యపై సమీక్షించారు. ఉప్పలగుప్తం, కాట్రేనికోన, ఐ.పోలవరం, రాజోలు, అల్లవరం మండలాల్లో కొన్ని గ్రామాలలో ఖరీఫ్ సీజన్‌లో వరి నాట్లు ఆలస్యంగా వేయడం వల్ల అకాల వర్షాల మూలంగా సాగు ఆలస్యమైనందున ఈ నెల 25 వరకు సాగునీరు అందించాల్సి ఉంటుందని క్షేత్రస్థాయి అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల వారీగా పంటల సాగుకు సంబంధించిన కారణాలతో నివేదిక రూపొందించిన అనంతరం నీటిలభ్యతపై జలవనరుల శాఖ ఉన్నతాధికారులకు విన్నవించి సాగునీటి కొరతను అధిగమిస్తామన్నారు. ప్రతి ఆయకట్టు ఆఖరి ఎకరా వరకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాగునీరు సరఫరాపై ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, రెవెన్యూ, ఇరిగేషన్ వ్యవసాయ శాఖల సమన్వయం చేసుకుంటూ వారబంది పద్ధతిలో నిర్దేశిస్తూ ఆఖరి ఎకరం వరకు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. రబీ సీజన్ ముగుస్తుండడంతో ఇఇలు, డిఇఇలు, ఎఇఇలు వరకు క్షేత్రస్థాయిలో ఉండి సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని, రబీ పంటకు రానున్న పది, పదిహేను రోజుల్లో రైతులకు సాగునీరు అందించేలా ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలన్నారు. నీటి సంరక్షణ పద్ధతులను ప్రోత్సహించేలా రైతులకు సమగ్ర అవగాహనను పెంపొందించడంతోపాటుగా నీటి వృథాను తగ్గించి సాగునీటి వినియోగాన్ని గరిష్ఠతరం చేస్తూ ఎక్కువ విస్తీర్ణంలో పంటల సాగుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలన్నారు. వేసవిలో నీటిపారుదల వ్యవస్థలు మెరుగుపరచాలని జల వనరులశాఖ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.మాధవి, జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు, జల వనరుల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ బి.శ్రీనివాసరావు, ఎస్‌డిసి కృష్ణమూర్తి, వ్యవసాయ శాఖ ఎడి షంషీ, జలవనరుల శాఖ సహాయ ఇంజనీర్లు పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-అమలాపురం

వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగా పలు కార్యక్రమాలను వారి సంక్షేమానికి అమలు చేస్తోందని జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ఎన్.రాజకుమారి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో వికలాంగులకు డిఆర్‌ఒ ద్వారా ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికలాంగుల స్వతంత్రతను, చలన శీలతను జీవన నాణ్యతను మెరుగు పరచడానికి విద్యను అభ్యసించేందుకు ఈ ఉపకరణాలు ఎంతగానో దోహదపడతాయన్నారు ఉపకరణాల పంపిణీ ద్వారా వారికి అవసరమైన సహాయక పరికరాలను అందించడం శుభ పరిణామం అన్నారు. జిల్లా సర్వ శిక్ష అభియాన్ విద్యా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వీల్ చైర్లు, ఊతకర్రలు, చేతి కర్రలు, వినికిడి యంత్రాలు, దృష్టి లోపం ఉన్నవారికి కంటి అద్దాలు, బ్రెయిలీ లిపి స్లేట్, కృత్రిమ అవయవాలు, చలన శీలతను పెంపొందించే మూడు చక్రాల వాహనాలు అందుకు మార్గనిర్దేశం చేయడానికి అధునాతన స్టిక్స్ ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు ప్రత్యేక ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఇఒ షేక్ సలీం బాషా, కలెక్టరేట్ ఎఒ కె.కాశీవిశ్వేశ్వర రావు, కో ఆర్డినేటర్లు ఎంబిబి.సత్యనారాయణ, భీమారావు పాల్గొన్నారు.

అవార్డును ప్రదానం చేస్తున్న ప్రతినిధులు

గిన్నిస్ రికార్డ్స్‌లోకి కోనసీమ కుర్రోడు

ప్రజాశక్తి-అమలాపురం

గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో కోనసీమ కుర్రోడు తన పేరును నమోదు చేసుకున్నాడు. అమలాపురం విద్యుత్ నగర్‌లో నివాసం ఉంటున్న కాకర జగన్ మూర్తి సుమలత దంపతుల పెద్ద కుమారుడు కాకర టిను నోబెల్ స్థానిక ఐఆర్ఎ స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్నాడు. చదువుతోపాటు సంగీతంపై ఇష్టం పెంచుకొని కీబోర్డ్ వాయించడంలో పట్టు సాధించాడు. హైదరాబాద్‌లోని హల్లెల్ మ్యూజిక్ స్కూల్ మేనేజ్మెంట్ కీబోర్డ్ ఈవెంట్లో గిన్నిస్ రికార్డుకు 8 దేశాల నుండి అభ్యర్థులను ఆహ్వానించింది. మొత్తం 1,046 మంది పేర్లు నమోదు చేసుకోగా ఏడాది పాటు ఆన్‌లైన్‌లో శిక్షణ ఇచ్చారు. 2024 డిసెంబర్ 1న 1,046 మందితో ఒకే టైమ్‌లో గంట పాటు ఆన్‌లైన్‌లో నాన్ స్టాప్‌గా వారు ఎంపిక చేసిన స్వరాలు వాయించారు. ఆ తరువాత ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో అప్లోడ్ చేశారు. దీన్ని గుర్తించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు టిను నోబెల్‌ను ఎంపిక చేశారు. హైదరాబాద్ మణికొండలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు, అగస్టీన్ మెడల్ అందజేశారు.

కార్టూ'నిజం'



గురుకులంలో పాడైన కూరలతో వంటలు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఠానేలంక అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో వంట సిబ్బంది పురుగులు పట్టిన, నిల్వ ఉన్న కూరగాయలతో వంట చేసేందుకు సిద్ధం చేస్తుండగా పేరెంట్స్ కమిటీ సభ్యులు అడ్డుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ టి.గంగాభవాని పర్యవేక్షణ లోపం కారణంగా పాఠశాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని విద్యార్థినిల తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మన్ జక్కంపూడి కిరణ్ కుమార్‌కు ఫిర్యాదు చేయడంతో మంగళవారం రాత్రి ఆయన గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. వంటశాలను పరిశీలించి బయట పారవేసిన కూరగాయలను గుర్తించి పేరెంట్స్ కమిటీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంట చేసే నిర్వాహకులు తీరు సరిగ్గా లేదని పేరెంట్స్ కమిటీ సభ్యులు పేర్కొంటూ తాము పాడైపోయిన కూరగాయలు వినియోగాన్ని అడ్డుకోకపోయి ఉంటే వాటిని వండి పెట్టే వారిని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ తీరు పట్ల ఆయన అసహనం వ్యక్తం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హెచ్చరించారు. దీనిపై ఫుడ్ ఇన్స్పెక్టర్ సుబ్బారావుకు డిసిఒ శైలజకు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం వారు వసతి గృహాన్ని పరిశీలించారు. వంటగదిని, స్టోర్ రూమ్‌లో ఉన్న సరుకుల నాణ్యతను పరిశీలించగా నిల్వ అయిపోయిన రాగిపిండి ప్యాకెట్లను గుర్తించి, ఆ 12 ప్యాకెట్లు సీజ్ చేశారు. దీనిపై ప్రిన్సిపల్‌కు నోటీసు ఇచ్చి జెసికి నివేదించనున్నట్లు పేర్కొన్నారు. ఉప్మాకు వినియోగించే రవ్వ పురుగులు పట్టి ఉండటం, బొబ్బర్లు కూడా పుచ్చిపోయి ఉండటాన్ని గుర్తించి స్టోర్ రూమ్ నుండి వాటిని తొలగించారు. కూరగాయలు, పళ్లు తీసుకునేటప్పుడు నిల్వ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. వంటకు వినియోగించే ఆహార పదార్థాలు నాణ్యత ప్రమాణాలు లేనట్లు గుర్తిస్తే మెస్ కమిటీ టీచర్స్ వాటిని తిరస్కరించి, మంచివి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇస్తామన్నారు. అనంతరం డిసిఒ శైలజ, అసిస్టెంట్ ఫుడ్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, హెల్త్ ఆఫీసర్ రవికుమార్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ టి.గంగాభవాని, పేరెంట్స్ కమిటీ చైర్మన్ నల్లా సత్యనారాయణతో పాటు మెస్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు వంట తయారీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆహార పదార్థాల తయారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నాణ్యతా ప్రమాణాలపై పలు సూచనలు ఇచ్చారు. నిబంధనల ప్రకారం నాణ్యత ఉన్న ఆహార పదార్థాలను వినియోగించాలని, పాడైపోయిన కూరగాయలు, పళ్లు, నిల్వ అయిన వంట పదార్థాలు ఉంటే గుర్తించి వెంటనే తొలగించాలని, కొత్త వాటితో వంట చేయాలని ఆదేశించారు. పరిశీలించిన విషయాలను అధికారులకు నివేదిస్తామని తెలిపారు.

పౌష్టికాహారంతో పరిపూర్ణ ఆరోగ్యం

అవగాహన కల్పిస్తున్న జిల్లా ఐసిడిఎస్ పిడి శాంత కుమారి

ప్రజాశక్తి - ఆలమూరు

ఉత్తమ పౌష్టికాహారం తీసుకోవడంతో వివిధ వ్యాధుల నుండి రక్షణే కాక పరిపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చునని ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శాంతకుమారి అన్నారు. ఆమె ఆదేశాల మేరకు స్థానిక ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలో బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి 22 వరకు పోషణ్ పక్వాడా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గర్భస్థ శిశువు నుంచి బిడ్డ పుట్టిన వెయ్యి రోజుల కాలవ్యవధి వరకు సంరక్షణ, ఈ సమయంలో గర్భిణి, శిశువు ఆరోగ్యంగా ఉండడానికి తగిన పౌష్టికాహారం, వైద్యపరీక్షలు, ఐరన్, కాల్షియం, అయోడిన్ సాల్ట్, విటమిన్లు, ఆకు కూరలు, కాయగూరలు, పాలు, గుడ్లు, ఎడబ్ల్యూసిలో ఇస్తున్న 5 రకాల బాలసంజీవిని కిట్లు తీసుకోవాలన్నారు. రోజూ తినే ఆహారంలో తప్పనిసరిగా చిరుధాన్యాలు చేర్చుకోవాలని తెలిపారు. ప్రసవ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముర్రుపాల గురించి, 6 నెలలు పాటు తప్పకుండా తల్లి పాలు మాత్రమే ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. అంగన్వాడీలకు పలు సలహాలు సూచనలు ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎ.రాజు, సిడిపిఒ ఎ.గజలక్ష్మి, ఎపిఒ అరుణకుమారి, ఎపిఎం ధనరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగలక్ష్మి, అరుంధతి, అంగన్వాడీలు, అధికసంఖ్యలో గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

పదవులతో వైసిపి మరింత బలోపేతం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న పదవుల ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు అన్నారు. నంగవరంలో బుధవారం స్థానిక సర్పంచ్, వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు జిన్నూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన పార్టీ సమావేశం నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, మాజీ మంత్రులు పినిపే విశ్వరూప్, ముద్రగడ పద్మనాభంను వైసిపి పిఎసి సభ్యులుగా మాజీ ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డిని పార్టీ జిల్లా అధ్యక్షునిగా, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్‌ను అమలాపురం పార్లమెంటు సమన్వయకర్తగా, యువ నాయకుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్‌ను అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి నియమించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. మళ్లీ వైసిపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు సమిష్టిగా పార్టీ శ్రేణులు కృషి చేస్తామన్నారు. సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, ఎంపిటిసి సభ్యురాలు వంగా గిరిజ కుమారి, మాజీ సర్పంచ్ శీలం సూరిబాబు, వైసిపి నాయకులు పోతుమూడి కొండ బాబు, కోటుం లోవరాజు, కాట్రు కృష్ణ, యాళ్ల చిన్న పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో విక్టరీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన కోనసీమ జిల్లా స్థాయి చెస్ పోటీలలో విక్టరీ అకాడమీ విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. నగదు బహుమతులు అందుకున్న తొలి పది స్థానాలలో ఏడుగురు విక్టరీ అకాడమీ విద్యార్థులేనని అకాడమీ ప్రిన్సిపల్ తాడి వెంకట సురేష్ తెలిపారు. ప్రథమ బహుమతి బండారు నానిబాబు రూ.4000 నగదు బహుమతి గెలుచుకోగా ద్వితీయ స్థానంలో దాకారపు సాత్విక్ రూ.3000, తృతీయ స్థానంలో తాడి సాయి వెంకటేష్ రూ.2000 నగదు బహుమతి గెలుచుకున్నారు. నాలుగవ స్థానంలో నల్ల లోహిత్ కుమార్ రూ.1000, ఐదో స్థానంలో యర్రంశెట్టి చరణ్ రూ.వెయ్యి గెలుచుకున్నారని ఆయన తెలిపారు. బుధవారం జరిగిన అభినందన సభలో బహుమతులు పొందిన ఈ విద్యార్థులను పలువురు ప్రముఖులు అభినందించారు.

17 నుంచి విద్యార్థుల ఎగ్జిబిషన్లు

ప్రజాశక్తి-అమలాపురం

విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా వ్యాపారాత్మక ఆలోచనల అభివృద్ధి ప్రదర్శనలకు ఈ నెల 17న శ్రీకారం చుట్టనున్నట్లు డిఇఒ షేక్ సలీం బాషా తెలిపారు. వ్యాపార ఆలోచనలతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ముందడుగు వేయాలన్నారు కోనసీమ జిల్లాలో వ్యాపారాత్మక ఆలోచనల అభివృద్ధి కార్యక్రమాల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతోందన్నారు. సమగ్ర శిక్ష ఎపి పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న తొమ్మిదో తరగతి విద్యార్థులను భవిష్యత్తు వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఐదు దశలుగా విజయవంతంగా అమలవుతుందన్నారు. ఈ దశలో జిల్లాలోని 42 ఎంపికైన పాఠశాలల విద్యార్థులు స్వయంగా రూపొందించిన వ్యాపార ప్రాజెక్టులను ఆన్‌లైన్ ద్వారా సమర్పించారన్నారు. వారు స్వంతంగా గుర్తించిన ఆలోచనలను ఆచరణలో చూపిస్తూ వ్యాపార విలువలు, ఆవిష్కరణలు, మార్కెట్ అవసరాలు, పెట్టుబడి వివరాలు వంటి అంశాలను సమన్వయ పరిచిన ప్రణాళికలను రూపొందించడం విశేషమన్నారు. ఈ ప్రతిభను మరింత ప్రోత్సహించేందుకు, ఉత్తమంగా ఎంపికైన 10 ప్రాజెక్టులను ఈ నెల 17న గురువారం రామచంద్రపురంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ ఉన్నత పాఠశాలలో జరగబోయే జిల్లా స్థాయి ప్రదర్శనలో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనను జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీం బాషా ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ ఆలోచనలను ఆచరణలోకి తేవడమే కాక స్వయం ఉపాధి అవకాశాలను గుర్తించడంలో ముందుండేలా ప్రోత్సహించడమే ఈ ప్రదర్శన ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మరింత సమాచారం కోసం జిల్లా సైన్స్ అధికారి గిరిజాల వెంకట సుబ్రహ్మణ్యంను 9640188525లో సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ డ్రైవ్

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు అద్దరి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని ఖండ్రికపేట ఎంపిపి పాఠశాల ఉపాధ్యాయులు ఆవాస ప్రాంతాల్లో పిల్లలను గుర్తించేందుకు డ్రైవ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ క్రమంలో ఐదుగురు బాలలను గుర్తించి ఒకటవ తరగతిలో పాఠశాలలో చేర్పిస్తామన్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయాలని, బడి బయట పిల్లలు అందరూ బడిలోనే ఉండాలని, ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకష్ణన్, విద్యార్థి మిత్రలపై అవగాహన కల్పించి తల్లిదండ్రులను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లి రాంబాబు, సిఆర్ఎంటి వెంకట జ్యోతి, అంగన్‌వాడీ టీచర్స్ వరలక్ష్మి, మణి పాల్గొన్నారు.

సిద్ధార్థలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని శ్రీసిద్ధార్థ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె.ముల్లారావు మాట్లాడుతూ ఎల్‌కెజి, యుకెజి విద్యార్థులను తదుపరి తరగతికి ఆహ్వానించే కార్యక్రమంలో భాగంగా వారికి పట్టాలు ప్రదానం చేసి విద్యార్థులను సత్కరించినట్టు తెలిపారు. ఈ విధంగా విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని చిన్ననాటి నుంచి పెంపొందింప జేయడానికి ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసి వారి భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాటలు వేయాలని ఆకాంక్షిస్తూ, పట్టాలు పొందిన విద్యార్థులను డైరెక్టర్ ముల్లారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ, హైస్కూల్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపిపి పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చింతలూరు ఎంపిపి పాఠశాల వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ బి.అప్పాజీ హాజరై పాఠశాలలో వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య వల్ల ఉత్తమ ఫలితాలు సాధ్యమని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల్లో స్ఫూర్తిని కలిగించేలా స్నాతకోత్సవం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల హెచ్ఎం ఉడతా వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు వాసా నాగ వీర దుర్గాప్రసాద్, సిఆర్ఎంటి అపర్ణ పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న మలేరియా అధికారి

పిహెచ్‌సిలను పరిశీలించిన మలేరియా అధికారి

ప్రజాశక్తి -ఐ.పోలవరం

జి.వేమవరం, కేశనకుర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ ఉన్న వైద్య సిబ్బందితో సీజనల్ వ్యాధులపై, ఎన్‌విబిడిసిపి డ్రై డే ఫ్రైడే గురించి చర్చించారు. సీజనల్ వ్యాధులపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. జ్వరం వచ్చిన ప్రతిరోగికీ మలేరియా పరీక్షలు చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. రికార్డులను పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్లకు తగు సూచనలు ఇచ్చారు. సిబ్బందికి దోమల నివారణపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.వేమవరం, కేశనకుర్రు వైద్య అధికారులు డాక్టర్ ఇందిరాశ్రీ, డాక్టర్ ఎంఎస్ రాజేష్ బాబు, సబ్ యూనిట్ ఆఫీసర్ పిఎస్‌వి.రాజకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి
రోడ్డుపై బంధువుల ఆందోళన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని వెంకటనగరం-కొత్తూరు రహదారిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. చింతలూరు గ్రామానికి చెందిన అన్నదమ్ములు నందవరపు వీరబాబు (20), నందవరపు కృష్ణ బైక్‌పై కొత్తూరు ఫంక్షన్‌లో పాల్గొని తిరిగి ఇంటికి వెళ్తుండగా వెంకటనగరం చెరువు సమీపంలో యుజె.పురం వైపు వెళ్తన్న బోర్ వెల్ లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నందవరపు వీరబాబు (20) తలకి తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ వెనుక కుర్చున్న నందవరపు కృష్ణ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన కృష్ణను 108 వాహనంలో ప్రత్తిపాడు సిహెచ్‌కి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. ఈ నేపథ్యంలోనే మృతిని, క్షతగాత్రుని కుటుంబీకులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన యువకుడు మృతి

ప్రజాశక్తి రామచంద్రపురం

ద్రాక్షారామ-రామచంద్రపురం మెయిన్ రోడ్‌లో రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి చెందాడు. కె.గంగవరం గ్రామానికి చెందిన పెద్దింశెట్టి కేశవ (36) అముజూరులో హెచ్‌పి గ్యాస్ గొడౌన్ నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి రామచంద్రపురం వైపు నుంచి బైకుపై వస్తుండగా లక్ష్మీ థియేటర్ వద్ద మరో బైకును ఢీకొట్టారు. దీంతో తీవ్ర గాయాలైన కేశవను కాకినాడ ప్రవేట్ ఆస్పత్రికి తరలించారు చికిత్స పొందుతూ బుధవారం మతి చెందినట్లు పోలీసులు తెలిపారు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శాంతకుమారి

అందరి సమన్వయంతో అభివృద్ధి జరగాలి

ప్రజాశక్తి-ఆలమూరు

అభివృద్ధి పనులు అందరి సమన్వయంతో నాణ్యతా ప్రామాణాలతో పారదర్శకంగా జరగాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, మండల ప్రత్యేకాధికారి బి.శాంత కుమారి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన జరగాల్సిన సర్వసభ్య సమావేశం సభ్యుల వాకౌట్‌తో అర్థాంతరంగా నిలిచిపోయింది. ఇందులో వైసిపి ప్రజా ప్రతినిధులకు ప్రోటోకాల్ ప్రకారం సమాచారం లేకుండా పనులు జరుగుతున్నాయని, వైసిపి కేడర్‌కు చెందిన ఎంపిపి సహా పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు సమావేశం నుంచి వాకౌట్ చేశారు. దీంతో ఎంపిడిఒ ఎ.రాజు మాట్లాడుతూ ఎంపిపి, వైస్ ఎంపిపిలు అందుబాటులో లేనందున సమావేశాన్ని ముగించినట్లు తెలిపారు. అనంతరం ఎంపిడిఒ ఎ.రాజు, తహశీల్దారు కెజె.ప్రకాష్ బాబు సమక్షంలో అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులను జరుగుతున్న జరగబోయే అభివద్ధిపై ఆరా తీశారు. అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్, సిడిపిఒ ఎ.గజలక్ష్మి, హౌసింగ్ ఎఇ డి.శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ లావణ్య, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సాయి కిషోర్, ఎపిఎం ధనరాజు, ఎపిఒ అరుణకుమారి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు నాగలక్ష్మి, అరుంధతి పాల్గొన్నారు.

కందుకూరి జీవితం ఆదర్శప్రాయం

ప్రజాశక్తి - ఆలమూరు

కందుకూరి వీరేశలింగం జయంతి, తెలుగు రంగస్థలం దినోత్సవం సందర్భంగా బాలమందిరం ఆధ్వర్యంలో స్థానిక శాఖా గ్రంథాలయంలో బుధవారం నిర్వహించిన వేడుకలు అందరినీ అలరించాయి. బాలమందిరం వ్యవస్థాపక అధ్యక్షుడు అంగర గోపాలాచార్యులు (కృష్ణశ్రీ) అధ్యక్షతన జరిగిన వేడుకల్లో విశిష్ట అతిథిగా ఎంపిడిఒ రాజు ముఖ్యఅతిథిగా, ఎంఇఒ భమిడిపాటి అప్పాజీ, గ్రంథాలయాధికారి తమ్మా నమశ్శివాయ హాజరయ్యారు. ఇందులో భాగంగా సంధిపూడి ఎంపిపి పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటిక అందరినీ అలరించింది. ఈ నాటికలో వీరేశలింగంగా ఎం.పూర్ణచంద్రరావు, పున్నమ్మగా టి.రామదీపిక, మంత్రాల మర్రిడయ్యగా టి.భాగ్యశ్రీ, శిష్యునిగా జివి.మణికంఠ స్వామి నటించారు. ఇక ఆలమూరు ఎంపిపి మోడల్ ప్రైమరీ పాఠశాల-1కి చెందిన 5వ తరగతి విద్యార్థి మానుపల్లి జయశంకర్ వేణుగోపాల్ ప్రదర్శించిన వీరేశలింగం వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎంపిడిఒ రాజు మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం జీవితం ఆదర్శప్రాయమని, తన జీవితాన్ని అంతా సామాజిక రుగ్మతలపై పోరాడడానికి వినియోగించారని అన్నారు. తన కుమారునికి సైతం వితంతువుతో వివాహం జరిపించడం ద్వారా ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు.

విజేతలతో ఎంపిడిఒ రాజు తదితరులు

విద్యార్థులు కందుకూరిని ఆదర్శంగా తీసుకొని ముందడుగు వేయాలని ఎంఇఒ భమిడిపాటి అప్పాజీ అన్నారు. అనంతరం నాటిక పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.శ్రీనివాసరావు, నాగరాణి, పాఠకులు రామకృష్ణ, కిరణ్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌లో అర్జీలు స్వీకరిస్తున్న ఎంఎల్ఎ బండారు

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-రావులపాలెం

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశ ద్ధితో పని చేస్తోందని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయం వద్ద ఎంఎల్ఎ సత్యానందరావు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. పలు గ్రామాల నుండి ప్రజలు ఎంఎల్ఎకు వినతులు అందజేశారు. వఅశ్రీ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని, నేటి ప్రజాదర్బార్‌లో 292 వినతులు వచ్చాయని తెలిపారు. వాటి పరిష్కారం కోసం వినతులను ఆయా శాఖల అధికారులకు పంపుతామని తెలిపారు. గత ప్రభుత్వంలో జగన్ పేదలను మోసం చేసి ఇచ్చిన ఇళ్ల పట్టాలపై అధికంగా వినతులు, ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. త్వరలోనే ప్రజలు పెట్టుకొన్న అర్జీలను పరిష్కరించి అర్హులకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఆకుల రామకృష్ణ, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు, గుత్తుల పట్టాభిరామారావు, జక్కంపూడి వెంకటస్వామి పాల్గొన్నారు.

జగ్గిరెడ్డికి నాయకుల అభినందన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

జిల్లాకు వైసిపి అధ్యక్షునిగా మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైసిపి అధ్యక్షుడు జగ్గిరెడ్డికి సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, వైసిపి నాయకులు అభినందనలు తెలిపారు. బుధవారం గోపాలపురంలోని జగ్గిరెడ్డి స్వగృహంలో జగ్గిరెడ్డికి చిన్నవరాజు నాయకులు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జగ్గిరెడ్డిని అభినందించిన వారిలో మునిపల్లి సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్రరావు మున్సిపల్ కౌన్సిలర్ చిత్రపు రామకృష్ణ, వైసిపి నాయకులు పోలిమాటి రామకృష్ణ, మధుర రమేష్, మట్టా రాము, మధుర ప్రసాద్ ఉన్నారు.

ఘనంగా కందుకూరి జయంతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు జూనియర్ కళాశాలలో కందుకూరి జయంతోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడారు. కందుకూరి వీరేశలింగం గొప్ప సంఘ సంస్కర్త అని, సమాజాన్ని జాగృతం చేసి, చైతన్యం కలిగించిన 'నవయుగ వైతాళికుడు' కందుకూరి వీరేశలింగం 177వ జయంతి జరపడం గొప్ప విషయం అన్నారు. ఛాందస భావాలతో, అంధవిశ్వాసాలతో సమాజంలో అజ్ఞానాంధకారం ఉన్నపుడు సంస్కరణలతో సంఘాన్ని మేల్కొల్పిన పునరుజ్జీవ ప్రదాత కందుకూరి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పద్మజ, తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎన్.సుజాత, చలం, శ్రీదేవి పాల్గొన్నారు.

చెరువు గట్టుపై ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

వల్లూరు గ్రామంలోని పెద్ద చెరువుగట్టుపై ఉన్న ఆక్రమణలను బుధవారం పంచాయతీ, రెవెన్యూ, పోలీస్ అధికారుల సమక్షంలో తొలగింపు పనులు చేపట్టారు. చెరువుగట్టుపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్న నేపథ్యంలో ఎంపిడిఒ కె.రత్నకుమారి సమక్షంలో ఇఒపిఆర్‌డి మోహన్, ఆర్ఐ అర్జమ్మ, ఎస్ఐ రవికుమార్, గ్రామ కార్యదర్శి సత్తిబాబు, పలు గ్రామాల కార్యదర్శులు, సచివాలయ, పోలీస్ సిబ్బంది, ఆక్రమణలు తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎపిడిఒ రత్నకుమారి, ఇఒపిఆర్‌డి మోహన్, గ్రామ కార్యదర్శి సత్తిబాబు మాట్లాడుతూ ఆక్రమణల తొలగింపుపై ఐదేళ్లుగా ఆక్రమణదారులకు నోటీసులు అందజేసినట్లు, 3 నెలల క్రితం కూడా నోటీసులు అందజేసినట్లు తెలిపారు. వీరు స్పందించకపోవడంతో చెరువుగట్టుపై ఉన్న 20 ఇళ్లను తొలగిస్తున్నట్టు తెలిపారు. వీరిలో 9 మందికి ఇళ్ల స్థలాలు, గృహాలు, లేకపోవడంతో వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గృహాలు తొలగించుకునేందుకు సమయం ఇవ్వాలని కోరినప్పటికీ నిరాకరించారు.


ఎంపీ బోస్‌ను సత్కరిస్తున్న నాయకులు

ఎంపీ బోస్‌కు పలువురి అభినందన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

వైసిపి పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యునిగా నియమితులైన ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్‌ను పార్టీ సీనియర్ నాయకుడు, సొసైటీ మాజీ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్య, విలసవిల్లి వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బోస్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. బోస్ నేతత్వంలో పార్టీ పూర్వ వైభవాన్ని సంతరించు కుంటుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

ఘనంగా ఎస్‌వి కన్వెన్షన్ హాల్ ప్రారంభం

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త రావాడ సత్యనారాయణమూర్తి (సత్తిబాబు) నిర్మించిన శ్రీవినాయక కన్వెన్షన్ హాల్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వినియోగదారులకు అన్ని వసతులతో కూడిన కన్వెన్షన్ హాల్ నిర్మించి అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. పలువురు శ్రేయోభిలాషులు ఈ స్థలాన్ని ప్లాట్‌లుగా చేసి విక్రయిస్తే మంచి లాభాలు వస్తాయని చెప్పారన్నారు. అయినా పలువురికి వినియోగంగా ఉండేలా ఏదైనా నిర్మించాలని సంకల్పించి ఈ కన్వెన్షన్ నిర్మాణం చేసినట్లు సత్తిబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ స్థాయి ప్రముఖులే కాకు వివిధ జిల్లాలకు చెందిన ప్రముఖులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై సత్తిబాబును అభినందించారు. అనంతరం కళ్యాణం హాలులో కుటుంబ సమేతంగా సత్తిబాబు శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణంగా ఘనంగా నిర్వహించారు.

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

ఆకట్టుకున్న పౌరాణిక నాటక సన్నివేశాలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ప్రముఖ సంఘసంస్కర్త బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని బుధవారం భీమనపల్లి శ్రీశిరంగు రంగనాయకమ్మ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు నాటకం తెలుగు భాషా పండితులు పచ్చిమాల నాగరాజు ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ తరం విద్యార్థులకు పౌరాణిక నాటకాలు అంటే తెలిసే విధంగా ఉపాధ్యాయులు ప్రదర్శించిన పౌరాణిక నాటక ఘట్టాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విశ్రాంత ఉపాధ్యాయులు కడలి త్రిమూర్తులు ప్రదర్శించిన దుర్యోధన మయసభ ఘట్టం ఇంగ్లీషు ఉపాధ్యాయుడు రాయి వెంకటేశ్వరరావు ప్రదర్శించిన అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయుడు చక్రపాణి శ్రీకృష్ణుడి అభినయం అలరింపజేసింది. అనంతరం విద్యార్థులు భరతనాట్యం ప్రదర్శించారు. పౌరాణిక పాత్రలు ప్రదర్శించిన ఉపాధ్యాయులు త్రిమూర్తులు, చక్రపాణి, వెంకటేశ్వరరావును ఎస్ఎంసి చైర్మన్ గుర్లింక చిన్న, హెచ్ఎం నూకల సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.లక్ష్మి, కె.గౌరి, శిరంగు సుబ్బలక్ష్మి, ముత్యాల నరసింహమూర్తి, పద్మనాభన్, అరవ స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **DONTAMSETTI SANTOSHI KUMARI,** W/o. Venkata Raju, D.No. 80-22-15/6, Jayasree Gardens, 4th Street, Rajahmundry, E.G.Distrct, A.P., PIN: 533101, I have changed my name from DONTAMSETTI SANTHOSH KUMARI (Old Name) to **DONTAMSETTI SANTOSHI KUMARI** (New Name). Hence forth Iam being called **DONTAMSETTI SANTOSHI KUMARI,** W/o. Venkata Raju, for all purpose.

పడిపోయినవి

పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామానికి చెందిన అడ్డగర్ల గుణ వంశీ, S/o. సురేంద్రనాథ్ తెలియజేయునది ఏమనగా, నా స్టడీస్‌కు సంబంధించిన 10వ తరగతి, ఇంటర్మీడియట్ మార్కుల లిస్ట్‌లు జిరాక్స్ నిమిత్తం ది. 01-4-2025వ తేదీన పెద్దాపురం తీసుకుని వెడుతుండగా పడిపోయినవి. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు: అడ్డగర్ల గుణ వంశీ
S/o. సురేంద్రనాథ్, కాండ్రకోట
పెద్దాపురం మండలం
సెల్: 8985957279

డిగ్రీ సర్టిఫికెట్ పడిపోయినది

అమలాపురం పట్టణం, సూర్య నగర్‌కి, చెందిన కుడుపూడి ఆది కిషోర్‌కు సంబంధించిన బీఎస్సీ డిగ్రీ ఒరిజినల్ & ప్రొవిజినల్ సర్టిఫికెట్ ది. 07-04-2025 తేదీన అమలాపురం గడియార స్తంభం సెంటర్‌కు ఆటోలో వెళ్ళుతుండగా పడిపోయినది. **డిగ్రీ ఒరిజినల్ సీరియల్ నెంబర్: 71459, రిజిస్టర్ నెంబర్: 99003105.** దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

కుడుపూడి ఆదికిషోర్
S/o. స్వామి శెట్టి, డో.నెం. 5-4-29/4/1
సూర్య నగర్, అమలాపురం
సెల్: 8500823368, 7702100691

పాస్‌పోర్ట్ పడిపోయినది

తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, రఘుదేవపురం, వడ్డీలపేట, డోర్ నెంబర్ 13-109 కాపురస్తులు సిబేరు సత్యం గారి కుమారుడు సిబేరు చిన్న నారాయుడు యావన్మందికి తెలియజేస్తున్నది ఏమనగా, నా యెక్క పాస్‌పోర్ట్ **G 6836687**, తేది. 03-02-2025 న సీతానగరం నుండి రాజమండ్రి వెళుతుండగా మార్గమధ్యలో పాస్‌పోర్ట్ పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

సిబేరు చిన్న నారాయణ
S/o. సత్యం, డోర్ నెం. 13-109,
వడ్డీలపేట, రఘుదేవపురం, సీతానగరం
మండలం, తూర్పుగోదావరి జిల్లా,
పిన్ కోడ్: 533287, సెల్: 8919650915

వేలం ప్రకటన
మహారాజశ్రీ గౌరవనీయులైన రాజమహేంద్రవరం 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఈ.పి. నెం. 7/2025
ఓ.యస్. నెం. 72/2018

Between:
కర్రి శ్రీధర్ రెడ్డి -డిక్రీ హోల్డర్
మరియు
కొత్త చలపతిరావు, (తండ్రి) మంగరాజు, హిందువు, వయస్సు 57 సం॥లు, డోరు నెం. 78-16-22, శ్యామలానగర్, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా. -జె.డి.ఆర్

పై నెంబరు డిక్రీ బాకీకి జడ్జిమెంట్ డెటార్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై కోర్టు వారు సమక్షములో **ది. 01-05-2025 తేదీన ఉదయం 10.30 గంటల లగాయితు** బహిరంగ వేలము జరుపబడును. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనవచ్చును. మిగతా వివరములకు డిక్రీ హోల్డరు గారి అడ్వకేటు ఆఫీసు నందు గాని, పై కోర్టు నజారతు ఆఫీసు నందు గాని తెలియజేయబడును.

వేలం కాబడు షెడ్యూలు ఆస్తి వివరములు

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్ మండలం, కోలమూరు గ్రామం, కోలమూరు గ్రామపంచాయతీ, రాజమండ్రి సబ్-రిజిస్ట్రీలో చేరిన రిజాయితీ మెరక ఆర్.యస్. నెం. 733/1బి, 733/1సి యందు పి.ఆర్. నెం. 116/84 ద్వారా అప్రూవల్ పొందిన లే-అవటు దాఖలా ప్లాటు నెం. 3 యందు చ॥గ॥ 250 లు ఖాళీ నివేశ్న స్థలముకు హద్దులు, వివరము.

తూర్పు: రోడ్డు - అ. 45 లు. దక్షిణం: రోడ్డు - అ. 50 లు. పడమర: ప్లాటు నెం. 5 రు స్థలము - అ. 45 లు, ఉత్తరం: ప్లాటు నెం. 4 రు స్థలము - అ. 50 లు. సదరు హద్దుల మధ్య గల చ॥గ॥ 250 లు ఖాళీ నివేశ్న స్థలము, అందు మామూలు ఈజిమెంటు హక్కులతో సహా.

డిక్రీ హోల్డరు విలువ : రూ. 10,00,000/-
అమీనా కిమ్మత్తు : రూ. 12,50,000/-
జె.డి.ఆర్ కిమ్మత్తు: ఇవ్వలేదు
మార్కెట్టు విలువ : రూ. 25,00,000/- లు నిర్ణయించడమైనది.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్
డోరు నెం. 86-11-11/1
రాజమహేంద్రవరం వాద్రేవునగర్, తిలక్ రోడ్డు
ది.15-4-25 రాజమహేంద్రవరం

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
క్రెడిటార్ ఐ.పి. నెం. 8/2025

పార్టీలు:
బల్లెన నారాయణరావు -పిటీషనరు
మరియు
1. పుక్కళ్ళ రామచంద్రరావు, (తండ్రి): రాము, హిందువు, వయస్సు 43 సం॥లు, డోరు నెం. 4-32, వాడపేట, భూలోకమ్మ గుడి దగ్గర, ధవళేశ్వరం గ్రామం, రాజమహేంద్రవరం రూరల్ మండలం, తూర్పుగోదావరి జిల్లా.
2. పుక్కళ్ళ సీమ దేవి, (భర్త) రామచంద్రరావు, హిందువు, వయస్సు 30 సం॥లు, డోరు నెం. 4-32, వాడపేట, భూలోకమ్మ గుడి దగ్గర, ధవళేశ్వరం గ్రామం, రాజమహేంద్రవరం రూరల్ మండలం, తూర్పుగోదావరి జిల్లా.
3. పుక్కళ్ళ లాస్య ప్రియ, (తండ్రి) రామచంద్రరావు, హిందువు, వయస్సు 11 సం॥లు, డోరు నెం. 4-32, వాడపేట, భూలోకమ్మ గుడి దగ్గర, ధవళేశ్వరం గ్రామం, రాజమహేంద్రవరం రూరల్ మండలం, తూర్పుగోదావరి జిల్లా.
4. పుక్కళ్ళ లావణ్య ప్రియ, (తండ్రి) రామచంద్రరావు, హిందువు, వయస్సు 9 సం॥లు, డోరు నెం. 4-32, వాడపేట, భూలోకమ్మ గుడి దగ్గర, ధవళేశ్వరం గ్రామం, రాజమహేంద్రవరం రూరల్ మండలం, తూర్పుగోదావరి జిల్లా.
(రెస్పాండెంటులు 3 & 4 వార్లు మైనర్లు అయినందున గార్డియన్ 2వ రెస్పాండెంటు, పుక్కళ్ళ సీమ దేవి)
5. ది అఫీషియల్ రిసీవర్, జిల్లా కోర్టు కాంపౌండ్, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా -రెస్పాండెటులు

పై పిటీషనరు 1వ రెస్పాండెంటును ఇన్సాల్వెంటుగా డిక్లేర్ చేయమని దాఖలు చేసిన ఇన్సాల్వెన్సీ పిటీషను పై కోర్టులో ది. 06-05-2025వ తేదీకు వాయిదా అయి వున్నది. కావున పై పిటీషనులో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టు ఎదుట **ది. 06-05-2025వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై పిటీషను పిటీషనరు తరపున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్
డోరు నెం. 86-11-11/1
రాజమహేంద్రవరం వాద్రేవునగర్, తిలక్ రోడ్డు
ది.15-4-25 రాజమహేంద్రవరం

మహారాజశ్రీ పెద్దాపురం ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.109/2016 ఇన్
ఐ.ఎ.నెం.380/2023

బిట్వీన్ :-
గద్దే వరలక్ష్మి ... వాది
మరియు
చావా లక్ష్మి (డైడ్) వగైరా ... ప్రతివాది
ఆర్-5 నల్లూరి ధనలక్ష్మి, భర్త. తెలీదు, వ.43సం॥లు, గోలివారి వీధి, పెద్దాపురం.
ఆర్-10 పసిల శ్రీనివాస్, తండ్రి. లేటు సత్యనారాయణ, వ.25సం॥లు, డోర్.నెం.1-137, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.
ఆర్-11 పసిల జగదీష్‌కుమార్, తండ్రి.లేటు సత్యనారాయణ, వ.23సం॥లు, డోర్.నెం.1-137, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది చనిపోయిన కారణంగా వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుతూ వాది పిటీషను దాఖలు చేయగా **Abatemet** ని **setaside** చేయుటకు గాను సదరు పిటీషనులో కోర్టు వారు మీకు ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకొనక, కాలయాపన చేస్తున్నారు. సదరు దావా ది.21-4-2025కి వాయిదా అయివున్నది. మీకు సదరు పిటీషనుపై నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనుపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నా స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది.21-04-2025**వ తేదీన **గం.10:30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ కోర్టు వారు తీర్మానించుదురని తెలియ జేయడమైనది.

సి.హెచ్. కనకదుర్గారావు, అడ్వకేట్
సి.హెచ్. చంద్రశేఖర్, అడ్వకేట్
డోర్.నెం.16-10-16, కబాడి వీధి,
పెద్దాపురం-533 437, కాకినాడ జిల్లా.

మహారాజశ్రీ పెద్దాపురం ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.109/2016 ఇన్
ఐ.ఎ.నెం.381/2023

బిట్వీన్ :-
గద్దే వరలక్ష్మి ... వాది
మరియు
చావా లక్ష్మి (డైడ్) వగైరా ... ప్రతివాది
ఆర్-5 నల్లూరి ధనలక్ష్మి, భర్త. తెలీదు, వ.43సం॥లు, గోలివారి వీధి, పెద్దాపురం.
ఆర్-10 పసిల శ్రీనివాస్, తండ్రి. లేటు సత్యనారాయణ, వ.25సం॥లు, డోర్.నెం.1-137, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.
ఆర్-11 పసిల జగదీష్‌కుమార్, తండ్రి.లేటు సత్యనారాయణ, వ.23సం॥లు, డోర్.నెం.1-137, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది చనిపోయిన కారణంగా వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుతూ వాది పిటీషను దాఖలు చేయగా సదరు పిటీషనులో కోర్టువారు మీకు ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకొనక, కాలయాపన చేస్తున్నారు. సదరు దావా ది.21-4-2025కి వాయిదా అయివున్నది. మీకు సదరు పిటీషనుపై నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనుపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నా స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది.21-04-2025**వ తేదీన **గం.10:30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియ జేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

సి.హెచ్. కనకదుర్గారావు, అడ్వకేట్
సి.హెచ్. చంద్రశేఖర్, అడ్వకేట్
డోర్.నెం.16-10-16, కబాడి వీధి,
పెద్దాపురం-533 437, కాకినాడ జిల్లా.

మహారాజశ్రీ పెద్దాపురం ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.109/2016 ఇన్
ఐ.ఎ.నెం.379/2023

బిట్వీన్ :-
గద్దే వరలక్ష్మి ... వాది
మరియు
చావా లక్ష్మి (డైడ్) వగైరా ... ప్రతివాది
ఆర్-5 నల్లూరి ధనలక్ష్మి, భర్త. తెలీదు, వ.43సం॥లు, గోలివారి వీధి, పెద్దాపురం.
ఆర్-10 పసిల శ్రీనివాస్, తండ్రి. లేటు సత్యనారాయణ, వ.25సం॥లు, డోర్.నెం.1-137, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.
ఆర్-11 పసిల జగదీష్‌కుమార్, తండ్రి.లేటు సత్యనారాయణ, వ.23సం॥లు, డోర్.నెం.1-137, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది చనిపోయిన కారణంగా వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుతూ వాది పిటీషను దాఖలు చేయగా 490 రోజులు **Delay Condone** చేయుటకు సదరు పిటీషనులో కోర్టు వారు మీకు ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకొనక, కాలయాపన చేస్తున్నారు. సదరు దావా ది.21-4-2025కి వాయిదా అయివున్నది. మీకు సదరు పిటీషనుపై నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనుపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నా స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది.21-04-2025**వ తేదీన **గం.10:30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ కోర్టు వారు తీర్మానించుదురని తెలియ జేయడమైనది.

సి.హెచ్. కనకదుర్గారావు, అడ్వకేట్
సి.హెచ్. చంద్రశేఖర్, అడ్వకేట్
డోర్.నెం.16-10-16, కబాడి వీధి,
పెద్దాపురం-533 437, కాకినాడ జిల్లా.

ద్రాక్షారామలో అమలు కాని స్వచ్ఛ భారత్

ప్రజాశక్తి-రామచంద్రపురం

కేంద్ర ప్రభుత్వం భారతదేశాన్ని పరిశుభ్రభారతావనిగా తీర్చిదిద్దాలని ఏర్పాటు చేసిన స్వచ్ఛభారత్ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. 2014 అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ కలలు కన్న పరిశుభ్ర భారతదేశాన్ని ఆవిష్కరించాలని ఉద్దేశంతో ప్రధాన నరేంద్ర మోడీ స్వచ్ఛ భారత్ పథకాన్ని అమలు చేశారు. 2014 నుండి ఐదేళ్లపాటు దేశంలో అన్ని రాష్ట్రాలను పరిశుభ్రపరచాలని దీని ఉద్దేశం.. అయితే 11 ఏళ్లయినా ఇది క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. రామచంద్రపురం మండలంలో మేజర్ పంచాయతీ అయినా ద్రాక్షారామలో స్వచ్ఛభారత్ అమలుకు నోచుకోలేదు. ఇక్కడ గల భీమేశ్వర స్వామి వారి ఆలయానికి రాష్ట్ర నలుమూలల నుండి యాత్రికులు వస్తుంటారు. ఆలయం వెనకవైపు గల రహదారి వెంబడి నిత్యం చెత్తాచెదారం పెరిగిపోవడంతో పాటు అపరిశుభ్రతతో, తీవ్ర దుర్గంధం వెద జల్లుతోంది. గతంలో ఇక్కడ డంపింగ్ యార్డ్ ఉండటం వల్ల దీన్ని తొలగిస్తే గాని పరిశుభ్రత ఏర్పడదని భావించి డంపింగ్ యార్డ్ వేరే చోటకు తరలించారు. అప్పటితో సమస్య పరిష్కారం అవుతుందని అందరూ భావించారు. అయితే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా బియ్యం పేట రోడ్డు వెంబడి శ్మశానం వరకు చెత్త పోగులు దర్శనమిస్తూ పందులు సంచరిస్తూ తీవ్ర దుర్గంధం భరించలేని విధంగా పరిస్థితి తయారయింది. ఇక్కడ పరిస్థితి గమనిస్తే స్వచ్ఛభారత్ ఎంత చక్కగా అమలవుతుందో అర్థమవుతుంది. దీనిపై అధికారులు దృష్టి సారించి వెంటనే పారిశుధ్య పనులు చేపట్టాలని, గ్రామంలో స్వచ్ఛ భారత్ అమలుకు చర్యలు చేపట్టాలని ద్రాక్షారామ పరిసర ప్రాంతాలవాసులు, యాత్రికులు కోరుతున్నారు.

ఆలయం వెనక గల రోడ్డులో చెత్తాచెదారం

IN THE HON'BLE COURT OF V ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT : VISAKHAPATNAM O.S.1221/2022

Between:
CANARA BANK, (erstwhile Syndicate Bank) **Chinawaltair Branch,** Visakhapatnam ...Plaintiff
And
NR Travels, Rep by its Managing Partner Shri P Naresh & another ...Defendants

SUMMONS

To,
D-2: Sri Gadhi Ramesh, S/o. Gadhi Apparao, aged 49 years, Partner of NR Travels, resident of D.No.4-57, Kolimeru Nandivampu, East Godavari, Andhra Pradesh-533401.

Please take notice that the above named Plaintiff has filed O.S. 1221/2022 against you and another and the said matter is posted on **25-04-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble court either in person or through duly instructed Advocate on **25-04-2025** at **10.30 A.M** to answer all material questions, failing which the above suit will be heard and determined in your absence, and the Hon'ble court will proceed further in accordance with law.

(By Order of the Hon'ble Court)
Smt. **N. Nalini,** Advocate
Visakhapatnam, Cell: 9346308183.

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD. O.S.No.447 of 2023

Between:
Union Bank of India, [A Govt. of India undertaking] [formerly] Andhra Bank Credit card Division rep. by its, Senior Manager Koti, Sultan Bazar, Hyderabad. ...Plaintiff.
And
Smt. Mahalakshmi Nandika, W/o Mr.Sathi Raju, Aged 56yrs, Occ: Private, D.No.5-177, Kothapeta Qarry Road, Davaleswaram, Rajamundry-533124. ...Defendant.

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No.447 of 2023 on the file of Hon'ble XXI Junior Civil Judge, City Civil Court, Hyderabad for recovery of due amount of Rs.1,65,689.65 pertaining to your credit card no. 4511-50xx-xxxx-2017. You are therefore directed to appear in person or through Advocate on 18.06.2025 at 10.30 a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]
M.V.NAGARAJ. V.V.S.ANNARAM
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18, Chikkadapalli, Hyderabad. Cell:96496-66587

తడిసిన ధాన్యంపై ఉప్పు ద్రావణం చల్లాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

అల్పపీడన వర్షాలకు రైతులు ఆరబెట్టుకున్న ధాన్యం తడిస్తే దానికి ఉప్పు ద్రావణం పిచికారీ చేసి నిల్వ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారులు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఇంకా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తాము పండించినధాన్యం సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అరబెట్టుకున్న ధాన్యం తడిస్తే 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేస్తే మొలక రాకుండా నివారించవచ్చని అధికారులు వివరించారు. ఈ మేరకు కె.గంగవరం, దంగేరు, పాణింగపల్లి, కుందూరు గ్రామాల్లో రైతులు ఆరబెట్టుకున్న ధాన్యాన్ని వ్యవసాయాధికారులు మండల వ్యవసాయ సహాయ సంచాలకులు రంగారావు, మండల వ్యవసాయాధికారి బి.రవి, వ్యవసాయ సహాయకులు పావని తదితరులు పంటలను పరిశీలించారు. రైతులు తడిసిన పంటలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించారు. మరో రెండు రోజులపాటు వరి కోతలను వాయిదా వేసుకోవాలని రైతులకు అధికారులు సూచించారు.

దస్తావేజు పడిపోయినది

పూర్వం తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్, ఏ.పి.యస్.పి. క్యాంప్, సర్పవరం, అవంతినగర్, డోరు నెం.5-186/బి రు కాపురస్తులు కొంచ వీరాస్వామి, **S/o.** కొంచ రామకృష్ణ గారి యొక్క ఒరిజినల్ క్రయ దస్తావేజు ఈ క్రింది నుదహరించబడినది పడిపోయినది.

Land షెడ్యూల్ వివరం

S.No.	Date of Doct.	Doc.No.	మండలం	గ్రామం	సర్వే నెంబరు	Extent A.C
1	10-01-2008	36/2008	కిర్లంపూడి	ముక్కొల్లు	487/2, 487/3	2-47

ప్రయాణం చేయు సమయంలో మార్గమధ్యలో పడిపోయినదని తెలియజేసియున్నారు. ప్రస్తుతం వీరు రైతు నేస్తం Loan నిమిత్తం ది.జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్, కాకినాడ, పిఠాపురం బ్రాంచ్‌లో Loan కొరకు నకలు కాపీపై దరఖాస్తు చేసియున్నారు. కావున దీనిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యడల 7 రోజులలో మాకు తెలియజేయవలసినదిగా కోరుచున్నాము. దీనికి భిన్నముగా ఏమి జరిగిననూ మేము తీసుకొనబడు సివిల్, క్రిమినల్ చర్యలకు పూర్తిగా బాధ్యులు అగుదురనియు ఇందుమూలముగా తెలియజేయుచున్నాము.

పిఠాపురం
16-04-2025 ది.జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ కాకినాడ, పిఠాపురం బ్రాంచ్